## ప్రపంచ శాంతికై సువార్త పాదయాత్ర



యాత్రలో భాగంగా బైబిల్‌ను పంచి పెడుతున్న దృశ్యం

**కళ్యాణదుర్గం టౌన్, జనవరి 16 ప్రభాతవార్త**

ప్రపంచ శాంతి, ప్రజలందరికీ మేలు జరగాలని సువార్త పాదయాత్ర కళ్యాణదుర్గం నుంచి దొడగట్ట వరకు ప్రజల కష్ట సుఖాలు తెలుసుకుంటూ సాగిన పాదయాత్ర ఎంతో ఆనందంగా ఉందని రాష్ట్ర ఉత్తమ సామాజిక సేవా అవార్డు గ్రహీత చల్లా కిషోర్ చౌదరి పేర్కొన్నారు. నూతన సంవత్సరంలో ప్రజల్లో మమేకమై, వారి ఇబ్బందులు, కష్టాలు, నష్టాలు, రోగాలు ఏమన్నా ఉన్నాయా తెసుకుని వారికోసం ప్రార్థనలు చేసి, బైబిల్స్ పంపిణీ చేయడం, అన్ని వర్గాల ప్రజలు స్వాగతించారని కళ్యాణదుర్గం సి అండ్ ఐజి యం చర్చ్ నుంచి ఈ పాదయాత్రను చర్చ్ కమిటీ అధ్యక్షులు చల్లా రాజశేఖర్ చౌదరి, పాస్టర్స్ ఐసయ్య, డిఎన్.పాల్, ప్రార్థన చేసి ప్రారంభించారు. ఇక్కడ నుంచి చల్లా కిషోర్ చౌదరి, డీన్లు కిరణములు సువార్త బృందం పాస్టర్స్ జన్‌పాల్, ఓబధ్య, సంఘ నాయకులు రోజ్లీ రాజేష్, అర్థర్‌బాబు, రూపేష్, బ్రదర్ స్వరూప్, దొడగట్ట ఏళ్ల తిమ్మారెడ్డి, సువార్త గాయకులు టీచర్స్ శాంతి, ప్రైస్కిల్లా, సెలినచౌదరి, హేమ, నివేదిత చౌదరి, జీవన్ రామాంజి, జయ, ప్రసాద్, తిమోతి తదితరులు పాదయాత్రలో దేవుని సత్య సువార్త ప్రకటిస్తూ, చక్కటి పాటల ద్వారా ఘనంగా యాత్ర సాగింది. ఇజ్రాయెల్, పాలస్తీనా, ఘజాదేశాల మధ్య యుద్ద వాతావరణం తొలగి పోవాలని, మణిపూర్ రాష్ట్రంలో నెమ్మది కలగాలని ప్రార్థనలు చేసి పాదయాత్ర ముగించారు.

## ఘనంగా జ్యోతుల ఉత్సవ్ణం



జ్యోతుల ఉత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

**శెట్టూరు, జనవరి 16 ప్రభాతవార్త**

మండలంలోని లక్ష్మంపల్లి గ్రామంలో గ్రామ దేవత కొల్హాపురమ్మజాతర సందర్భంగా మంగళవారం అమ్మవారికి జ్యోతుల ఉత్స వ కార్యక్రమం గ్రామస్తులు భక్తాదులు పెద్ద ఎత్తున నిర్వహించారు. ఈ జ్యోతుల వైభోగాన్ని వీక్షించేందుకు చుట్టుపక్కల గ్రామస్తులు కాకుండా కర్ణాటక రాష్ట్రం నుంచి కూడా పెద్ద ఎత్తున భక్తులు హాజరై అమ్మవారిజ్యోతులు వస్తాయని తిలకించారు. ఈ జాతర ఇంకా మూడు రోజులు నిర్వహిస్తామని గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ వాల్లు తెలియజేశారు. ఇంత జాతరలో ఎలాటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్‌శాఖ వారు గట్టి బందోబస్తు నిర్వహించారు.

## ఘనంగా ఉమా మహేశ్వరనాయుడు జన్మదినం



కేక్‌ను కట్ చేసి జన్మదిన వేడుకలను నిర్వహిస్తున్న దృశ్యం

**కళ్యాణదుర్గం టౌన్, జనవరి 16 ప్రభాతవార్త**

అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం నియోజకవర్గం, కళ్యాణదుర్గం రూరల్ మండలం భట్టువానపల్లి గ్రామ క మిటీ అధ్యక్షుడు పోలార్పు భోగేష్, మున్సిపాలిటీ 15వ వార్డు ఐటిడిపి చాంపియన్ ఎర్రగుడి వెంకటేష్ జన్మదిన వేడుకలు కళ్యాణదుర్గం ఎన్టీఆర్ భవన్‌లో ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా టిడిపి ఇన్‌చార్జ్ మాదినేని ఉమామహేశ్వరనాయుడు, నాయకులు కార్యకర్తలు పాల్గొని వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## లో ఓల్టేజ్ సమస్యను పరిష్కరించాం... కాలవ




సెల్ఫీ చిత్రంతో మాజీ మంత్రి కాలవ

**డి.హీరేహాళ్, జనవరి 16 ప్రభాతవార్త:**

తెలుగుదేశం పాలనా కాలంలో రాయదుర్గం నియోజకవర్గంలో ఏడు విద్యుత్ సబ్‌స్టేషన్లను నిర్మించి లోవోల్టేజి సమస్యను తీర్చామని మాజీ మంత్రి, టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. తన 50 వారాల సెల్ఫీ ఛాలెంజిలో భాగంగా మంగళవారం డి.హీరేహాళ్ మండలంలోని ఓబుళాపురం గ్రామంలో టిడిపి హయాంలో నిర్మించిన 132/33కేవి సబ్‌స్టేషన్ వద్ద ఆయన 40వ సెల్ఫీ వీడియోను విడుదల చేశారు. నియోజకవర్గంలో లోవోల్టేజి సమస్య వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంనేవారన్నారు. వ్యవసాయ విద్యుత్తు మోటార్లు కాలిపోయి రైతులు ఆర్థికంగా తీవ్రంగా నష్టపోయి వారని ఆయన తెలిపారు. తెలుగుదేశం పాలనలో అన్నదాతలు ఇబ్బంది పడకుండా నిరంతర విద్యుత్తు సరఫరాకు ఏడు సబ్‌స్టేషన్లను నిర్మించి లోవోల్టేజి సమస్యలు పరిష్కరించడం జరిగిదని ఆయన తెలిపారు. రాయదుర్గం పట్టణంలో కూడా గార్మెంట్స్ కార్మికులు ఎదుర్కొంటున్న తీవ్ర లోవోల్టేజి సమస్యను పరిష్కరించామని కాలవ ఈ సందర్భంగా గుర్తు చేశారు. తాను ఒక నిర్దిష్ట ప్రణాళికతో రైతులు, ప్రజల అవసరాలకు అనుగుణంగా విద్యుత్ సరఫరా సామర్థ్యాన్ని పెంచడంతో పాటు అదనంగా ట్రాన్స్ ఫార్మర్లను ఏర్పాటు చేశామన్నారు. గత 20సంవత్సరాల పాటు రాయదుర్గంలో లోవోల్టేజి సమస్య రాకుండా ప్రత్యేకమైన జాగ్రత్తలు తీసుకున్నామని ఆయన చెప్పారు. నాలుగున్న రేళ్ల వైసిపి ప్రభుత్వం రైతులకు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయడంలో పూర్తిగా విఫలమైనట్లు ఆయన తెలిపారు. అప్రకటిక విద్యుత్ కోతలతో రైతులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని వ్యవసాయానికి కొత్తగా విద్యుత్ కనెక్షన్లు మంజూరు చేయడంలో వైసిపి ప్రజా ప్రతినిధులు శ్రద్ధ తీసుకోవడం లేదన్నారు. రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసే సామర్థ్యమున్న చంద్రబాబుకు మద్దతుగా నిలవాలని నియోజకవర్గ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలు

**అగళి, జనవరి 16 ప్రభాతవార్త**

మండల పరిధిలోని నర్సాంబూది గ్రామానికి చెందిన పూల వ్యాపారి రమేస్ రోడ్డుప్రమాదంలో మంగళవారం తీవ్రంగా గాయపడ్డారు. నర్సాంబూది వైపు నుంచి ద్విచక్ర వాహనంలో అగళి వైపు వస్తుండగా అగళి ఆసుపత్రి వద్ద కుక్క ద్విచక్ర వాహనానికి అడ్డం రావడంతో ప్రమాదం జరిగింది. ప్రమాదంలో రమేష్ తలకు బలమైన గాయాలు కావడంతో స్పృహ కోలో ్పయాడు. హుటాహుటిన కర్ణాటక రాష్ట్రం శిర ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## రాష్ట్రమంతటా తెదేపా ప్రభంజనం

**మాజీ మంత్రి కాలవ**



తెదేపా కండువా వేసి పార్టీలోకి ఆహ్వానిస్తున్న కాలవ

**డి.హీరేహాళ్, జనవరి 16 ప్రభాతవార్త:**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెలుగుదేశం ప్రభంజనం వీస్తోందని రాబోవు సార్వత్రిక ఎన్నికల్లో తెదేపా అఖండ విజయం సాధించడం ఖాయమని మాజీ మంత్రి, రాష్ట్ర తెదేపా పొలిట్‌బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసులు తెలిపారు. మంగళవారం డి.హీరేహాళ్ మండల పరిధిలోని ఓబుళాపురం, హీర్దేహాళ్, జాజరకల్లు గ్రామాల్లో తెదేపా మండల కన్వీనర్ హనుమంతరెడ్డి, తెదేపా జిల్లా ఉపాధ్యక్షులు నాగల్లి రాజు, ఆ పార్టీ శ్రేణులతో కలిసి పర్యటించి భవిష్యత్తుకు గ్యారెంటి... బాబు ష్యూరిటి, మన కోసం మన శీనన్న కార్యక్రమం నిర్వహించారు. ఈ నేపథ్యంలో ఆయన విలేఖర్లతో మాట్లాడుతూ వైసిపి పనైపోయిందని దుకాణం మూసుకోవాల్సిందేనని ఇక సీఎం జగన్‌మోహన్‌రెడ్డిని రాష్ట్ర ప్రజలు ఇంటికి సాగనంపుతారని ఆయన జోష్యం చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా వైసిపి శ్రేణులు పార్టీని వీడి తెదేపాలో చేరేందుకు క్యూ కట్టారని, ఇక వైసిపి తెదేపా గాలిలో కొట్టుకుపోతుందని ఆయన తెలిపారు. రాష్ట్రంలో తెలుగుదేశం గెలుపును ఎవరూ అడ్డుకోలేరని అన్ని వర్గాల ప్రజలు మార్పు కోరుకుంటున్నారని, సిఎం జగన్ దుర్మార్గ పాలనే ఇందుకు నిదర్శనమని ఆయన చెప్పారు. ఆయన పర్యటించిన ఆయా గ్రామాల్లో ఇంటింటికి తిరిగి బాబుతోనే సమన్యాయం జరుగుతుందని ఆయన పాలనలో సామాన్యులు అందరూ అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతారని ఆయన ప్రజలకు తెలిపారు. మనమందరం చంద్రబాబును సిఎంను చేసుకుంటే మీ జీవితాలతో పాటు మీ పిల్లల భవిష్యత్తుకు దిశా నిర్దేశం చేస్తారని ఆదోగతి పాలైన రాష్ట్రాన్ని చెక్కదిద్దుతారని ఆయన సూచించారు. ఆయా గ్రామాల్లో 103కుటుంబాలకు చెందిన వారు కాలవ సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. ఆయా గ్రామాలకు చెందిన యువకులకు, వైసిపి మద్దతుదారులకు కాలవ తెదేపా కండువాలఉ వేసి పార్టీలోకి ఆహ్వానించారు. మండల పరిధిలోని హెచ్‌ఎస్.తాండకు చెందిన యువకులు అధిక సంఖ్యలో కాలవ సమక్షంలలో తెదేపా కండువా వేసుకుని పార్టీలోకి చేరారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఎంపిటిసిలు గంగాధర, మొండి మల్లికార్జున, మాజీ ఎంపిపి ఎన్.పుష్పావతి, తెదేపా మాజీ కన్వీనర్ మాకాశి వెంకటేశులు, మాజీ ఎంపిటిసి గుండ్లపల్లి వెంకటేశులు, ఆ పార్టీ నాయకులు నారాయణస్వామి, మల్లికార్జునరెడ్డి, భీమరెడ్డి, న్యాయవాధి పంపాపతి, బిబిఆర్.తయాప్ప, సోమన్నగౌడ, దుర్గయ్య, రాజశేఖర్ శెట్టి, తిప్పేస్వామి, గోవిందరెడ్డి, తిమ్మారెడ్డి, మాజీ సర్పంచ్ హనుమంతు, మాజీ ఎంపిటిసి శివలింగ, కనిగిరి వన్నూరుస్వామి తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలతోనే మానసిక ఉల్లాసం



బహుతులు అందుకుంటున్న క్రీడాకారులు

**బొమ్మనహాళ్, జనవరి 16 ప్రభాతవార్త:**

యువకులు క్రీడలతోనే మానసిక ఉల్లాసం లబిస్తుందని ఉద్దేహాళ్ స్థానిక యూత్ సభ్యులు పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని ఉద్దేహాళ్ గ్రామంలో సంక్రాంతి పండుగను పరస్కరించుకొని గత మూడు రోజుల నుంచి గ్రామీణ ప్రాంత క్రీడాకారులకు క్రికెట్ పోటీలు నిర్వహించారు. మూడు రోజుల పాటు జరిగిన ఉల్లాసంగా ఉత్సాహంగా జరిగిన పోటిల్లో మున్నా జట్టు విజయం సాధించింది. విజయం సాధించిన మున్నా జట్టుకు ట్రోఫి, రన్నర్స్ రవి జట్టుకు ట్రోఫిని యూత్ నాయకుడు మున్నా సొంత ఖర్చులతో బహుమతి అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ క్రీడలతో శారీరక, మానసిక ఉల్లాసం, ఆరోగ్యం కలుగుతుందన్నారు. గ్రామీణ ప్రాంత క్రీడాకారుల్లో చైతన్యం తీసుకురావడానికి ప్రతి సంవత్సరం ఈ ఉద్దేహాళ్ గ్రామంలో సంక్రాంతి రోజు క్రికెట్ పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజు, యలప్ప పాల్గొన్నారు.

## కబడ్డి ప్రాచీన క్రీడ... ఎంపిడిఓ



మైదానంలో కబడ్డి క్రీడను ప్రారంభిస్తున్న ఎంపిడిఓ భాస్కర్‌బాబు

**డి.హీరేహాళ్, జనవరి 16 ప్రభాతవార్త:**

కబడ్డి ప్రాచీన క్రీడలలో ఒకటని ఈ భారత సంస్కృతికి, సాంప్రదాయానికి అత్యంత ప్రాధాన్యమైన క్రీడఅని ఎంపిడిఓ భాస్కర్‌బాబు కబడ్డి క్రీడను కొనియాడారు. మంగళవారం డి.హీరేహాళ్ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో ఆడుదాం-ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ఆయన సర్పంచ్ లక్ష్మి, మైనార్టీ నాయకుడు రహంతుల్లా తదితరులతో కలిసి కబడ్డి ఆటను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ క్రీడ యువకుల్లో స్ఫూర్తిని నిప్పుతోందని, దేహదారుడెం మానసిక ఉల్లాసం కలుగుతుందని, ఈ సాంప్రదాయ ఆటను గ్రామాల్లోని యువకులు బాగా ఇష్టపడతారని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. యువకులు ఈ ఆటను అచ్చుతో కాకుండా స్ఫూర్తితో ఆడి విజయం సాధించాలని యువతకు సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి కృష్ణయ్య, పిఈటిలు రామాంజినేయులు, హనుమంత రాయుడు, రాజశేఖర్‌రెడ్డి, దుర్గేష్, ఆయా గ్రామాల కమిటి బృందాలు పాల్గొన్నారు.

## చపాతీలు చేస్తు నిరసన తెలిపిన అంగన్‌వాడీలు



సమ్మె చేస్తున్న అంగన్‌వాడీలు

**బ్రహ్మసముద్రం జనవరి 16 ప్రభాతవార్త,**

కనుమరోజు చపాతీలుచేస్తు 36వ రోజున వినూత్న రీతిలో వంటవార్పులో భాగంగా తహశీల్దార్ కార్యాలయంవద్ద అంగన్‌వాడీలు,అయాలు చపాతీలు చేస్తూ అక్కడే తింటూ అంగన్‌వాడీల సమస్యలు తీర్చాలని అన్నారు. అగన్‌వాడీల జిల్లా యూనియన్ నాయకురాలు శకుంతలమ్మ మాట్లాడుతూ గర్భవతులకు,పిల్లలకు నిత్యం పౌష్టికాహారం అందించి వారికి సేవలుచేస్తున్న అంగన్‌వాడీల సమస్యలపై ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తుందని యస్మా పేరుతో అంగన్‌వాడీలను బెదిరిస్తే విధులకు హాజరౌతారని భ్రమలోవున్న ప్రభుతం ఇప్పటికైనా కళ్లుతెరచి అంగన్‌వాడీల సమస్యలు తీర్చకపోతే మాడిమాండ్‌లకోసం ఎన్నిరోజులైనా నిరసనలు చేస్తామని అంగన్‌వాడీలు అన్నారు.

## ఎస్వి ప్రసాద్ స్మారక అవార్డుల ప్రదానం



స్మారక అవార్డులు అందుకున్న కళాకారులు

**గుంతకల్లు టౌన్, జనవరి 16 ప్రభాతవార్త**

రంగస్థల, సినీనటుడు స్వర్గీయ ఎస్వి ప్రసాద్ స్మారక అవార్డుల ప్రదానోత్సవాన్ని మంగళవారం రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్స్ అసోసియేషన్ కార్యాయలంలో ఘనంగా నిర్వహించారు. ఎస్వి ప్రజానాటక కళాసమితి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి జనవిజ్ఞానవేదిక వ్యవస్థాపక అధ్యక్షులు గంగరాజు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. కళాకారులు కనుమరుగుకావచ్చుగాని వారు పోషించిన పాత్రలు ఎన్నటికి కనుమరుగుకావన్నారు. ఎస్వి ప్రసాద్ కర్నూల్ జిల్లా మద్దికెర గ్రామంలో జన్మించి చిన్నతనంలోనే నాటకాలపై ఆకర్షితులయ్యారన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో వేలాది నాటకాలు ప్రదర్శించి జాతీయ స్థాయిలో అవార్డులు పొందారని గుర్తు చేశారు. అలాగే పలు సినిమాల్లో కూడా నటించి సినీ దిగ్గజాలతో ప్రశంసలు అందుకున్నారన్నారు. అనంతరం రంగస్థల నటులు బి.నరసన్నయాదవ్, రైల్వేటీచర్ ఎల్‌సిహెచ్ సుధాకర్, తలారి రాముడు, టైలర్ శ్రీరాములుకు స్మారక అవార్డులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో జనవిజ్ఞానవేదిక రాష్ట్ర కార్యదర్శి హరిప్రసాద్‌యాదవ్, రిటైర్డ్ తహశీల్దార్లు ఇఒ రాముడు, చలపతి, రాష్ట్ర టీచర్స్ యూనియన్ రాష్ట్ర కౌన్సిలర్ నాగరాజు, రవి, ఈశ్వరప్ప, తదితరులు పాల్గొన్నారు.

## వాల్మీకి విగ్రహం ఏర్పాటుకు దాతల విరాళం



విరాళం అందిస్తున్న దాతలు

**రాయదుర్గం, జనవరి 16 ప్రభాతవార్త:**

పట్టణంలోని టవర్‌క్లాక్ ఆవరణంలో మహర్షి వాల్మీకి వినరగహ ప్రతిష్టాపనకు పలువురు వాల్మీకి సామాజిక సోదరులు విరాళం వితరణ చేశారు. మంగళవారం రాయదుర్గం వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షులు నాయకుల బండి క్రిష్టప్ప ఆదేశాల మేరకు ఆ సేవాసమితి ఉపాధ్యక్షులు మలకన్న, కోశాధికారి నాయకుల బండి చంద్రశేఖర్, ప్రధాన సలహాదారులు ఫలాలు రాజప్ప దాతలను కలిసి కట్ట నిర్మాణం విగ్రహ ప్రతిష్టాపన విషయాలను దాతలకు వివరించారు. అందుకు సమ్మంతించిన దాతలు కరెంటు బసవరాజు రూ.30,116, అజయ్‌టైలర్ రఘురూ.10,116, గుండా మేస్త్రీ రూ.5,116, మేస్త్రీ వెంకటేశులు రూ.5,116, కొండాపురం శ్రీరాములు రూ.5,116, నాయకుల తిప్పేస్వామి రూ.5,116లు విరాళం అందజేశారు. పట్టణంలోని కోటలో మారెమ్మ దేవాలయం వద్ద నిర్మాణంలో ఉన్న వాల్మీకి కళ్యాణ మండపం పునరుద్దరణ పనులకు రాయదుర్గం మండలంలోని మల్లాపురం గ్రామానికి చెందిన వాల్మీకి సామాజిక వర్గం, ఆ గ్రామ వాల్మీకి సంఘం సభ్యులు ఎక్స్ఆర్మీ వాల్మీకి జోగప్ప తదితరులు రూ.15,630తమ వంతు సహకారం అందించారు. ఈ సందర్భంగా వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షులు మాట్లాడుతూ వాల్మీకి సోదరులు మహర్షి వాల్మీకి విగ్రహ ప్రతిష్టాసనకు, వాల్మీకి కళ్యాణ మండపం పునరుద్దరణ పనులకు విరళాలు అందించిన దాతలు అందరికి ఆయన అభినందనలు తెలిపారు. వాల్మీకి సామాజిక వర్గం ఉద్యోగులు, వాల్మీకి సామాజిక వర్గం వ్యాపారులు వాల్మీకి కళ్యాణ మండపం పునరుద్దరణ పనులకు విరివిగా విరాళాలందించి తమ ఔనత్యాన్ని చాటుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆ సేవా సమితి ప్రధాన సలహాదారుడు తలారి రాజప్ప, సభ్యులు సిద్దలింగప్ప, తిప్పేస్వామి తదితరులు పాల్గొన్నారు.

## పాత్రికేయుల సంక్షేమ సంఘం కోశాధికారిగా దాదాపీరన్

**గుంతకల్లు టౌన్, జనవరి 16 ప్రభాతవార్త**



గుంతకల్లు పాత్రికేయుల సంక్షేమ సంఘం కోశాధికారిగా దాదాపీరన్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. స్థానిక ప్రెస్‌క్లబ్‌లో పాత్రికేయుల సమావేశాన్ని సంక్షేమ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు సి.శ్రీనివాసులు, బి.వెంకటేశ్వర్లు సమక్షంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మెజార్టీ సభ్యులు ఆమోదం తెలపడంతో కోశాధికారిగా దాదాపీరన్‌ను ప్రకటించారు. పాత్రికేయుల సంక్షేమానికి తనవంతు కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు.

## అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు



శిల్పారంలో నృత్యప్రదర్శనలోని ఓ దృశ్యం

**పుట్టపర్తిరూరల్, జనవరి 15, ప్రభాతవార్త**

సంక్రాంతి పర్వదినంను పురస్కరించుకొని పుట్టపర్తి శిల్పారామంలో ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను ఎంతగానో అలరించాయి. సోమవారం ఏర్పాటుచేసిన ముగ్గుల పోటీలలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని పోటీపడ్డారు. మంగళవారం సాయంత్రం 06:00 గంటల నుండి రాత్రి 09 గంటలవరకు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహజంచారు. పట్టణంలోని ప్రజలతో పాటు సమీప గ్రామాల నుండి ప్రజలు పాల్గొన్నారు. చిత్తూరు, మదనపల్లి కళాసాహితి నుండి వచ్చిన కళాకారులు తమ నృత్యాలతో ప్రక్షకులను అలరించారు. భరతనాట్యం, సినీగీతాలు, నృత్యాలు, మిమిక్రీ తదితర ఆటలతో ప్రజలను రంజింపచేశారు. జబర్దస్త్ సునామి సుధాకర్ బృందం చేసిన హస్య సన్నివేశాలు ప్రజలను ఎంతగానో ఆకట్టుకున్నాయి. స్థానిక బిల్డర్ కొండమ రాజు అందించిన సహాయ సహకారాలతో రెండు రోజుల పాటు కార్యక్రమాలు జరిగాయి. ముగ్గుల పోటీలలో పాల్గొని ప్రతిభ చూపిన మహిళలకు బహుమతులు అందేశారు. ఈ కార్యక్రమంలో శిల్పారామం సిబ్బంది పాల్గొన్నారు.

## సీనియర్ టిడిపి నాయకుని రాజీనామా

**అగళి, జనవరి 16 ప్రభాతవార్త**




మండల పరిధిలోని మధూడి గ్రామానికి చెందిన సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు కళ్లప్ప తన పదవికి రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు. తన రాజీనామా పత్రాన్ని మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకి ఫ్యాక్స్ ద్వారా పంపుతున్నట్లు తెలిపారు. 1982లో తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి పార్టీకి సేవలు అందించానని తనకు తృప్తిగా ఉందన్నారు. తనకు ప్రస్తుతం 84 సంవత్సరాలు అని వయస్సు వయోభారం వల్ల ప్రజలకు సేవ చేయలేని పరిస్థితులు ఏర్పడ్డాయని, శేషజీవితాన్ని సమసమాజ నిర్మాణానికి ఉపయోగిస్తానని తెలిపారు. రిటైర్డ్ ఏడిసిసి బ్యాంకు మేనేజర్‌గా, మాజీ సర్పంచుగా వారు సేవలు అందించారు. వయస్సు మీద పడటంతో పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనలేనని అందుకే పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు.

## నీటి సమస్య పరిష్కారానికి ప్రత్యేక చొరవ

**-సిస్టం వాటర్ ట్యాంకు ప్రారంభోత్సవంలో సర్పంచ్ మీనుగ లలిత**

**ఉరవకొండ, జనవరి 16 ప్రభాతవార్త**



సిస్టం ట్యాంకును ప్రారంభిస్తున్న సర్పంచ్

పట్టణంలో నీటి సమస్య పరిష్కారానికి మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి సహకారంతో ప్రత్యేక చర్యలు తీసుకొని అవసరమైనచోట సిస్టం ట్యాంకులను ఏర్పాటు చేయడం జరుగుతోందని మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ మీనుగ లలిత అన్నారు. పట్టణంలోని 7వ వార్డు సత్యనారాయణపేటలో ముఖ్య మంత్రి అభివృద్ధి నిధుల నుండి మంజూరైన 1.5 లక్షల రూపాయలతో నూతనంగా ఏర్పాటు చేసిన సిస్టం వాటర్ ట్యాంకును సర్పంచ్ మీనుగ లలిత మాజీ ఎంపీపీ చందా చంద్రమ్మతో కలిసి ప్రత్యేక పూజలు చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టౌన్ బ్యాంకు అధ్యక్షుడు చంగల మహేష్, కురుబ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ కె.గోవిందు, వైసీపీ పంచాయతీరాజ్ విభాగం జిల్లా అధ్యక్షుడు యం.బసవరాజు, మండల కోఆప్షన్ సభ్యుడు పామిడి సలీమ్, వార్డు సభ్యుడు పి.శర్మాస్, జేసీఎస్ కన్వీనర్ బి.ఆసీఫ్, స్థానిక నాయకులు నిమ్మల వెంకటరమణ, పచ్చిరవి, ప్రకాష్, సాదు వెంకటస్వామి, పోసా రామాంజినేయులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరామిరెడ్డి తాగునీటి సరఫరా కార్మికుల ధర్నా



పోలీస్ స్టేషన్ ముందు ధర్నా చేస్తున్న కార్మికులు

**ఉరవకొండ, జనవరి 16 ప్రభాతవార్త**

పెండింగ్ జీతాలు ఇవ్వాలని తాము సమ్మె చేస్తుంటే పైప్‌లైన్లు పగులగొట్టామని అధికారులు తప్పుడు పిర్యాదు చేస్తే పోలీసులు తమను స్టేషన్‌కు రప్పించారంటూ రాయదుర్గం, కళ్యాణదుర్గం నియోజకవర్గాలకు చెందిన శ్రీరామిరెడ్డి తాగునీటి పథకం కార్మికులు సోమవారం ఉరవకొండ పోలీస్ స్టేషన్ ముందు బైటాయించి ధర్నా నిర్వహించారు. సీఐటీయూ జిల్లా కార్యదరి ్శ నాగేంద్రకుమార్ నాయకత్వంలో స్థానిక సీపీఎం నాయకులు మధుసూదన్, రంగారెడ్డి, క్రిష్ణమూర్తి తదితరులతో కలిసి కార్మికులు స్టేషన్ ముందు బైటాయించి అధికారులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా కార్మికులు మాట్లాడుతూ తమకు పెండింగ్‌లోవున్న జీతాలు చెల్లించాలంటూ జనవరి 1వ తేదీ నుండి సమ్మె చేస్తున్నామని అయితే కౌకుంట్ల గ్రామంవద్ద తాము పైప్‌లైన్‌ను ధ్వంసం చేశామంటూ ఆర్‌డబ్ల్యూఎస్ డీఈఈ తప్పుడు పిర్యాదు చేస్తే పోలీసులు కేసు నమోదుకు సిద్ధమై తమకు ఇక్కడికి రప్పించారన్నారు. డీఈఈ ఒక గ్రామ సర్పంచుతో కలిసి ఎలాంటి జాగ్రత్తలు పాటించకుండా నీటిని వదలడంతోనే ప్రెషర్ అధికమై పైప్‌లైన్ పగిలిందని దానికి తమకు ఎలాంటి సంబంధం లేదన్నారు. సీఐ తిమ్మయ్య కార్మికులు, సీఐటీయూ నాయకులతో సమావేశమై చర్చించి కేసు నమోదు చేయలేదని సమగ్ర విచారణ అనంతరమే ఎలాంటి చర్యలైనా తీసుకుంటామని భరోసా ఇచ్చారు. అక్కడి ప్రజలు మాట్లాడుతూ పైప్‌లైన్‌ను ఎవరూ ధ్వంసం చేయలేదని ప్రెషర్ అధికమై పగిలిందని దీంతో తామే కొందరు కార్మికులకు సమాచారం అందించామని పోలీసులకు తెలిపారు.

## 36వ రోజు కొనసాగిన అంగన్‌వాడీల సమ్మె



36వ రోజు నిరవధిక సమ్మెలో పాల్గొన్న అంగన్‌వాడీలు

**ఉరవకొండ, జనవరి 16 ప్రభాతవార్త**

వేతనాలు పెంచాలని, సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు గ్రాట్యుటీ అమలు చేయాలన్న తదితర డిమాండ్లతో అంగన్‌వాడీలు చేపట్టిన నిరవధిక సమ్మె మంగళవారం 36వ రోజు కొనసాగింది. కనుమ పండుగ రోజు కూడా అంగన్‌వాడీలు సమ్మె కొనసాగించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు వరలక్ష్మి, రంగమ్మ, జ్యోతి, జయమ్మ, వెంకటలక్ష్మి, రబియా, గీత, శివగంగ, మస్తానమ్మ, ఎర్రమ్మ తదితరులు మాట్లాడుతూ తాము న్యాయమైన డిమాండ్ల సాధనకై సమ్మె చేస్తుంటే ప్రభుత్వం పట్టించకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడమే కాకుండా సమ్మెను నీరుగార్చడానికి ఎన్నో ప్రయత్నాలు చేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. తమ డిమాండ్లు పరిష్కారం అయ్యేంత వరకు ఎన్నిరోజులైనా సమ్మెను కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి ఎన్.మధుసూదన్ పాల్గొన్నారు.

## వైసీపీ నుండి టీడీపీలో చేరిన 30 కుటుంబాలు

**-కండువాలుకప్పి ఆహ్వానించిన సీనియర్ నేత పయ్యావుల శ్రీనివాసులు**



తెలుగుదేశం పార్టీలో చేరిన వారితో పయ్యావుల శ్రీనివాసులు

**ఉరవకొండ, జనవరి 16 ప్రభాతవార్త**

మండల పరిధిలోని మోపిడి గ్రామానికి 30 కుటుంబాలు వైసీపీను వీడి తెలుగుదేశం పార్టీలో చేరాయని ఆ పార్టీ వర్గాలు తెలిపాయి. అనంతపురంలోని రాంనగర్‌లోని ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ స్వగృహంలో సోమవారం వారికి టీడీపీ సీనియర్ నేత పయ్యావుల శ్రీనివాసులు పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన బోయ సునీల్, తిప్పన్న, ఆటో సతీష్, నరేష్, ప్రవీణ్, తారక్, హరి, పోలేరి, సతీష్, సంజయ్, డి.సతీష్, బోయ రామస్వామి, స్వామి, చాకలి గంగాధర్ తదితరులు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఇటీవల ప్రకటించిన 6 గ్యారంటీ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మోపిడికు చెందిన స్థానిక టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో చిన్నకారు రైతు దుర్మరణం

**ఉరవకొండ, జనవరి 16 ప్రభాతవార్త**



రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన బోయ రామన్న. ఇన్‌సెట్‌లో (ఫైల్‌ఫోటో)

మండల పరిధిలోని కోనాపురం గ్రామ సమీపంలో అనంతపురం-బళ్లారి 42వ నంబర్ జాతీయ రహదారిలో సోమవారం రాత్రి 11 గంటల సమయంలో జరిగిన జరిగిన రోడ్డు ప్రమాదంలో విడపనకల్లు మండలం పాల్తూరు గ్రామానికి చెందిన బోయ రామన్న (50) అనే చిన్నకారు రైతు దుర్మరణం పాలయ్యాడు. కుటుంబ సభ్యులు, పోలీసులు తెలిపిన మేరకు అనంతపురం ఆసుపత్రిలో చికిత ్స పొందుతున్న తన సన్నిహితుడికి కప్పు కోవడానికి రగ్గు ఇవ్వడానికిగాను రామన్న తన ద్విచక్ర వాహనంలో అనంతపురానికి వెళుతున్న సమయంలో ప్రమాదం జరిగి తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మరణించాడు. ఇతను నడుపుతున్న వాహనం అదుపుతప్పి బోల్తాపడి చనిపోయాడా లేక మరేదైనా వాహనం అతన్ని ఢీకొట్టి వెళ్లిపోయి ఉంటుందా అన్న విషయమై స్పష్టత కరువైంది. అతనికి భార్య వంద్రమ్మ, ముగ్గురు కొడుకులు చంద్ర, సతీష్, జయరామ్ ఉన్నారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని శవపరీక్షల అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు.

05ATP16_05ATP16.qxd 17-01-2024 AM 12:27 Page 1



# పండుగ పూట కూడా వీడని సమ్మె

నల్లచెరువు, జనవరి 16, ప్రభాతవార్త:
మండలంలోని అంగన్‌వాడీ కార్యకర్తలు, హెల్పర్స్ సమ్మెలో భాగంగా 36వ రోజు సోమవారం, మంగళవారం పండగ పూట కూడా సమ్మెను విజయవంతం చేయాలనే సంకల్పంతో ముందుకు వచ్చి కుటుంబ సభ్యులతో కలిసి దీక్షా శిబిరం వద్ద సంక్రాంతి సందర్భంగా ముత్యాల ముగ్గులతో గొబ్బె మ్మలతో వంటావార్పు నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు నాయ కులు రామకృష్ణ మాట్లాడుతూ అంగన్‌వాడీ కార్యకర్తలు, హెల్పర్స్ గత 36 రోజులుగా తమ న్యాయమైన డిమాండ్‌ల సాధన కోసం రాష్ట్రంలో అన్ని జిల్లాలో సామూహిక సమ్మె చేస్తున్నా ఈ ప్రభుత్వానికి చీమ కుట్టినట్లు కూడా చలనం లేకుండా పోయిందన్నారు. అదేవిధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి తన ప్రసంగంలో సకల శుభాలను ప్రసాదించే ఈ సంక్రాంతి సంబరాలు రాష్ట్రంలో ఉన్న ప్రతి ఒక్కరూ సంతోషంగా జరుపుకుంటున్నందుకు చాలా సంతోషంగా ఉందన్నారు కానీ ఇది నిజం కాదని మా అభిప్రాయం ఎందుకంటే ఈ రోజు రాష్ట్ర మొత్తం అన్ని రకాల ప్రజల సమస్యలతో బాధపడుతున్నారు, ఈ ముఖ్యమంత్రి ఎవరిని ఉద్దరించారనీ సంతోషంగా పండుగ జరుపుకోవాలి, అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్‌ను రోడ్డున పడేసినందుకా లేక ఇసుక అందుబాటులో లేక దాదాపు 30 లక్షల మంది భవన నిర్మాణ కార్మికులు ఉపాధి లేక రోడ్లపై పడినందుకా లేక ఈ 5 సంవత్సరాలు నిత్యావసర సరుకులు ధరలు 10 రెట్లు అధికంగా పెంచినందుకా అన్నారు. అందేవిధంగా ఈ రాష్ట్రంలో ప్రజ లు సమస్యల్ని పట్టించుకోకుండా తనకు తానే సాటి అని గొప్పగా చాటింపు వేసుకొని సంతో షంగా పండుగ జరుపుకోవాలి అని ప్రజలకు పిలుపు ఇవ్వడం అప్పుడున్న ముఖ్యమంత్రికే చెందుతుందని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్ర మంలో సిఐటి యు నాయకులు బడా సుబ్బిరెడ్డి, రైతు సంఘం జిల్లా కౌన్సిల్ సభ్యులు శ్రీరాము లు, వ్యవసాయ కార్మిక సంఘం రమేష్, అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


వంటా వార్పు చేస్తూ నిరసన వ్యక్తం చేస్తున్న అంగన్‌వాడీ కార్యకర్తలు, హెల్పర్స్


ముగ్గులు వేస్తున్న అంగన్‌వాడీ కార్యకర్తలు, హెల్పర్స్

# శ్రీ పాలపాటిదిన్నె ఆంజనేయస్వామి దేవస్థానంలో పార్వేట ఉత్సవం

నల్లచెరువు, జనవరి 16, ప్రభాతవార్త:
మండల కేంద్రంలోని ప్రసిద్దిగాంచిన శ్రీ పాలపాటిదిన్నె ఆంజనేయస్వామి దేవస్థానం నందు ఆలయ ఈఓ రామాంజినేయులు, ఆలయ కమిటీ చైర్మెన్ భాస్కర్‌రెడ్డి కనుమ సందర్భంగా ఆలయంలో జరుగు కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఆలయ అర్చకులు నాగరాజు దాస్, సాయికిరణ్‌ల వారిచే స్వామివారికి ఉదయం అభిషేకాలు, తమలపాకులతో అలంకరణలు, ప్రత్యేక పుష్పాలతో అలంకరించి పాల పొంగులతో నిర్వహించి భక్తులకు దర్శన మిచ్చారు. భక్తులు ఉదయాన్నే స్వామివారి దర్శనానికి పోటెత్తారు. అనం తరం భక్తులు స్వామివారిని దర్శించుకొని తీర్థప్రసాదాలు అన్నదాన కార్యక్ర మాలు నిర్వహించారు. పలు గ్రామాల నుండి పానకం బండ్లు స్వామివారి చుట్టూ ప్రదర్శనతో ఆకట్టుకున్నారు. అనంతరం స్వామి వారి పంచలోహ విగ్రహంను ప్రాకారోత్సవం నిర్వహించారు. అదేవింగా పార్వేట కార్యక్ర మాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని వీక్షించేందుకు వేలాది మంది భక్తులు తరలి వచ్చారు.


పానక ఎద్దుల బండ్లతో స్వామివారికి సమర్పించేందుకు వచ్చిన గ్రామస్తులు


స్వామివారిని దర్శించుకున్న వైసిపి మహిళా విభాగం కార్యదర్శి దేశాయ్ భారతి రెడ్డి, సుధర్శన్‌రెడ్డి

# ఈ నెల 18న మెగా రక్తదాన శిబిరం

కదిరి, జనవరి 16 ప్రభాతవార్త
తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు మాజీ ముఖ్య మంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు 28వ వర్ధంతి సందర్భంగా ఈ నెల 18న మెగా రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నట్లు టిడిపి కదిరి నియోజకవర్గ ఇన్‌చార్జ్ కందికుంట వెంకట ప్రసాద్ పేర్కొన్నారు. మంగళవారం కందికుంట నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. పట్టణంలోని ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో ఈ నెల 18న గురువారం ఉదయం 8:30 గంటలకు రక్తదాన శిబిరం ప్రారంభించడం జరుగు తుం దన్నారు. రక్తదాన శిబిరంలో నాయకులు, కార్యకర్తలు అన్ని అనుబంధ సంఘాల నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని కందికుంట పిలుపునిచ్చారు.


మాట్లాడుతున్న టిడిపి ఇన్‌చార్జ్ కందికుంట

# ఆటో స్టాండ్ ప్రారంభించిన టిడిపి ఇన్‌చార్జ్ కందికుంట

కదిరి, జనవరి 16 ప్రభాతవార్త
పట్టణంలోని కోనేరు సమీ పంలో తెలుగుదేశంపార్టీ నియో జకవర్గ ఇన్‌చార్జ్ కందికుంట వెంకట ప్రసాద్ నూతన ఆటో స్టాండ్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ.. ప్రముఖ ప్రసిద్ది గాంచిన ఖాద్రి లక్ష్మినరసింహా స్వామి ఆలయానికి తెలుగు రాష్ట్రాల నుంచే కాక కర్ణాటక రాష్ట్రం నుంచి పెద్ద ఎత్తున భక్తులు వస్తున్నారని, భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఆటోలో ప్రయాణికులను వారి గమ్య స్థానాలకు చేర్చాలన్నారు. ఆటో కార్మికులకు తెలుగుదేశం పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని రాబోయే రోజుల్లో తెలుగుదేశ ంపార్టీ అధికార ంలోకి వచ్చిన వెంటనే కదిరి ప్రాంతాన్ని టూరిజం హబ్‌గా అభివృద్ధి చేస్తామ న్నారు. బయటి ప్రాంతాల నుంచి వచ్చే యాత్రికులు కొన్ని రోజులు ఉండే విధంగా ఏర్పాట్లు చేస్తామని ఆయన భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో ఆటో యూనియన్ నాయకులు తెలుగుదేశ ంపార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సమన్వయ కర్త మగ్బుల్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం

కదిరి, జనవరి 16 ప్రభాతవార్త
కదిరి నియోజకవర్గ వైసీపీ ఇన్‌చార్జ్, వైసీపీ సమన్వయ కర్త బిఎస్ మగ్బుల్ ఆధ్వర్యంలో మంగళవారం పులి పార్వేట కార్యక్రమానికి విచ్చేసిన భక్తాదులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ప్రతి సంవత్సరం సంక్రాంతి 3వ రోజు కనుమ సందర్భంగా కుమ్మరవాండ్లపల్లి కొండ కింద నరసింహస్వామి దేవాలయం వద్ద పార్వేట ఉత్సవం ఎంతో ప్రతిష్టాత్మకంగా జరుగుతుంది. ఈ కార్యక్రమానికి వివిధ ప్రాంతాల నుంచి భక్తాదులు విచ్చేశారు. ఈ సందర్భంగా మగ్బుల్ అహ్మద్ అన్నదాన కార్యక్రమం నిర్వహించడంతో భక్తాదులు హర్షం వ్యక్తం చేస్తూ అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసిన మగ్బుల్‌కు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు దాదాపీర్, బండారు మురళీ, నౌషద్, ఓం ప్రకాష్, షబ్బీర్, నాయుడు, కార్యకర్తలు, నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.


అన్నదానం నిర్వహిస్తున్న వైసీపీ నాయకులు

# ఏపి సిసి రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షురాలిగా వైఎస్ షర్మిలమ్మ


అన్నదానం నిర్వహిస్తున్న వైసీపీ నాయకులు

నల్లచెరువు, జనవరి 16, ప్రభాతవార్త:
నల్లచెరువు మండలంలోని కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ ఆంజనేయ ఆధ్వర్యంలో సంబరాలు నిర్వహించారు. ఏపిసిసి రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలిగా వైఎస్ షర్మిలమ్మ నియామకం కావడంతో నల్లచెరువు మండలంలోని స్థానిక బస్టాండ్ ఆవరణంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు సంబరాలు చేసుకొని బాణాసంచాలు పేల్చి మిఠాయిలు తినిపించుకున్నారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ ఆంజనేయప్ప మాట్లాడుతూ ఏపిసిసి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలిగా వైఎస్ షర్మిలమ్మకు పగ్గాలు ఇచ్చారని మేమందరం సంతోషంగా సంబరాలు జరుపుకున్నామని, పార్టీకి ఎల్లవేళలా పార్టీ కోసం కష్టపడి ముందుకు నడిపిస్తామని, 2024లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయాలని, పార్టీని గెలిపించుకుంటామని, మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలన్నీ ప్రజలకు నేరవేరుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రికి స్వాగతం పలికిన ఎమ్మెల్యే సిద్దారెడ్డి

కదిరి, జనవరి 16 ప్రభాతవార్త
ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి కదిరి ఎమ్మెల్యే డాక్టర్ పి.వి.సిద్దారెడ్డి పుష్పగుచ్చాలను అందజేసి ఘన స్వాగతం పలికారు. మంగళవారం పాలసముద్రం సమీపంలో ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన నాసిన్ అకాడమి ప్రారంభోత్సవానికి విచ్చేసిన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి కదిరి ఎమ్మెల్యే పి.వి.సిద్దారెడ్డి హెలిప్యాడ్ వద్ద పుష్పగుచ్చాన్ని అందజేసి స్వాగతం పలికారు. ఎమ్మెల్యేతోపాటు నియోజకవర్గ వైకాపా నాయకులు పాల్గొన్నారు.

# కాంతరాజుకమిటీ సిఫారసులను ప్రభుత్వం జారీలోకి తేవాల్సిందే

## - శోషిత సముదాయాల మహా సమాఖ్య ప్రధాన సంచాలకులు కెం.ఎం.రామచంద్రప్ప

బళ్లారి, జనవరి16, ప్రభాతవార్త;
కాంతరాజు కమిటీ సిఫారసు నివేదికను జారీలోకి తీసుకురావాలని డిమాండ్ చేస్తూ ఈనెల 28వ తేదీన చిత్రదుర్గలో శోషత సముదాయాల జాగృతి సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు, ఈ సమావేశానికి సీఎం సిద్దరామయ్యను ఆహ్వానించినట్లు, అదేరోజు ముఖ్య మంత్రి నివేదికలో జారీలోకి తెచ్చే ప్రకటన చేయవచ్చన్న నిరీక్షణ ఉందని, కర్ణాటక శోషిత సముదాయాల మహా సమాఖ్య ప్రధాన సంచా లకులు కెం.ఎం.రామచంద్రప్ప తెలిపారు. శోషితవర్గాలను అభివృద్ధి పథంవైపు నడిపించే ఉద్దేశ్యంతో కాంతరాజు నేతృత్వంలోని కమిటీని నియమించి జాతులవారీగా శైక్షణిక, ఆర్థిక సమీక్షకు ఆదేశించారు. అయితే నివేదిక సిద్ధమైన ఇన్నేళ్లుగా జారీలోకి తీసుకురాలేదు. అనంతరం వచ్చిన ప్రభుత్వాలు నివేదిక జారీ పట్ల గట్టి నిర్ణయం తీసుకోలేదని రామచంద్రప్ప ఆరోపించారు. ఉన్నతవర్గాలకు చెందిన కొందరు నాయకుల కారణంగా నివేదికను జారీలోకి తీసుకురాకుండా కాలయాపన చేశారని తెలిపిన ఆయన కాంతరాజు కమిటీ సిఫారసులు జారీలోకి తీసుకురావాలని, నివేదిక ఆధారంగా బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాలకు చెందిన ప్రజలకు ప్రభుత్వ పు సౌలభ్యాలు లభించాలి. అయితే ఉన్నతవర్గాల జాతులకు చెందిన నాయకులు కొందరు నివేదిక జారీకి వ్యతిరేకత చూపుతుండడం శోచనీ యమని, ముఖ్యమంత్రి సిద్దరామయ్య ఈసారి తప్పనిసరిగా జారీలోకి తీసుకొస్తారన్న విశ్వాసం ఉన్నదన్నారు. మహిళా రిజర్వేషన్ ఇస్తామని కేంద్రం చెబుతున్నదని, అయితే జనగణన లేకుండా రిజర్వేషన్ అమలులోకి రాదు. 15 సంవత్సరాలపాటు వ్యవధి ఉంది. జనగణనతో పాటు క్షేత్రాల పునర్విభజన, 15 సంవత్సరాల్లో రిజర్వేషన్ అమలు సాధ్యం కాదు. జనసంఖ్యకు అనుగుణంగా నిర్ణయించిన ప్రకారం మహిళా రిజర్వేషన్ జరగాల్సి ఉంది. అదేవిధంగా అల్పసంఖ్యాకులు, వెనకబడిన, దళితవర్గాల మహిళలకు అంతర్గత రిజర్వేషన్ కల్పించాలని కె.ఎం.రామచంద్రప్ప డిమాండ్ చేశారు. ఈ సందర్భంలో సమాఖ్య నాయకులు అనంతనాయక్, ఎ.మానయ్య, డా.గాదిలింగన్నగౌడ, కె.ఈ.చిదానందప్ప, హుమయూన్ ఖాన్, ముంద్రగి నాగరాజ్, పి.గాదెప్ప, తౌసిఫ్, హసీమ్, చంపాచవాన్, శేఖర్, మంజుల, ఉరుకుంద, మేయర్ శ్వేత తదితరులు పాల్గొన్నారు.


కె.ఎం.రామచంద్రప్ప

# జిల్లా బీజేపీ అధ్యక్షుడిగా అనిల్‌కుమార్‌నాయుడు

బళ్లారి, జనవరి16, ప్రభాతవార్త; కర్ణాటక బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు బి.వై.విజయేంద్ర రాష్ట్రంలోని అన్ని జిల్లాల నూతన బీజేపీ అధ్యక్షుల జాబితాను విడుదల చేశారు. బళ్లారి జిల్లా నూతన అధ్యక్షుడిగా అనిల్‌కుమార్ నాయుడును నియమిస్తూ ఆదేశాలు జారీ చేశారు. రానున్న లోకసభ ఎన్నికల దృష్టితో రాష్ట్రవ్యాప్తంగా 39 జిల్లాల నూతన బీజేపీ అధ్యక్షుల జాబితాను విడుదల చేసింది. బళ్లారి గాంధీనగర్ నివాసి అయిన అనిల్‌కుమార్ స్వగ్రామం తాలూకాలోని మోకా కాగా, 1979 ఫిబ్రవరి 20న జన్మించిన ఆయన ఎం.ఎ. విద్యాభ్యాసంతోపాటు న్యాయ విద్య అభ్యసించారు. వెనకబడినవర్గాలు కేటగిరి-2లో వచ్చే బలిజ సముదాయానికి చెందినవాడు. 45 యేళ్ల అనిల్‌కుమార్‌నాయుడు 2006లో ఏబీవీపీ కార్యకర్తగా చేరి అనేక పోరాటాల్లో, ఉద్యమాల్లో తనదైన పాత్ర పోషించారు. హిందూ జాగరణ వేదిక ఉత్తరప్రాంత కార్యదర్శిగానూ, ఏడు సంవత్సరాలపాటు బీజేపీ బళ్లారి జిల్లా సంఘటిత కార్యదర్శిగానూ, గత నాలుగు సంవత్సరాలుగా జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శిగా క్రియాశీలకంగా పని చేస్తున్న ఆయనను పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు బళ్లారి జిల్లా అధ్యక్షుడిగా నియమించడంతో పార్టీకి శక్తినిచ్చినట్లయ్యిందని, జిల్లా బీజేపీకి చెందిన ప్రముఖ నాయకులు అభిప్రాయం వ్యక్తం చేశారు. తన సేవలను పరిగణించిన పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు జిల్లా అధ్యక్షుడిగా నియమించడం సంతోషంగా ఉన్నదని అనిల్‌కుమార్‌నాయుడు తెలిపారు. బీజేపీ తత్వ సిద్ధాంతాలు చిన్ననాటి నుంచే తనను ప్రభావితం చేసినట్లు, పార్టీ నేతలైన అటల్‌జీ, అద్వానీ, మురళీమనోహర్‌జోషీ,, మాజీ సీఎం బి.ఎస్.యడియూరప్ప తదితర అనేక మంది నాయకుల ప్రభావం తనపై ఉన్నదన్నారు. పార్టీ పెద్దల ఆశీర్వాదంతో, సలహా, సూచనలతో వారి మార్గదర్శకంలో జిల్లాలో పార్టీని బలోపేతం చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నానన్నారు. పార్టీ కార్యకర్తలందరినీ ఏకతాటిపై తీసుకొచ్చి జిల్లాలో అన్నిచోట్ల బీజేపీ పార్టీని ప్రబలశక్తిగా తీర్చిదిద్దేందుకు అహర్నిశలు కృషి చేస్తానని చెప్పారు.


నూతన బీజేపీ జిల్లా అధ్యక్షుడు అనిల్‌కుమార్‌నాయుడు

# ఘనంగా శ్రీరంగనాథస్వామి కళ్యాణోత్సవం

తాడిపత్రిరూరల్, జనవరి 16 ప్రభాతవార్త
మండలంలోని శ్రీఆలూరు కోనరంగనాథస్వామి ఆలయంలో శ్రీదేవి, భూదేవి సమేత శ్రీరంగనాథస్వామి కల్యాణోత్సవం సోమవారం ఘనంగా జరిగింది. ధనుర్మాసం పురస్కరించుకుని సంక్రాంతి పండుగ సందర్భంగా ఉదయం స్వామివారికి అభిషేకాలు, అర్చనలు తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పండితులు శ్రీదేవి, భూదేవి సమేత శ్రీరంగనాథస్వామి ఉత్సవ విగ్రహాలను ప్రత్యేకంగా అలంకరించి సా ్వమివారికి కల్యాణోత్సవాన్ని శాస్త్రోక్తంగా వేదమంత్రాల నడుమ నిర్వహించారు. కాకర్ల రంగనాథ్ స్వామి వారి కల్యాణోత్సవాన్ని జరిపించారు. పెద్దఎత్తున భక్తులు తరలివచ్చి స్వామి వారి కల్యాణోత్సవాన్ని వీక్షించారు.
కల్యాణోత్సవానికి హాజరైన భక్తులు అన్నదాన సత్రంలో భోజ నాలు చేశారు. అదేవిధంగా ధనుర్మాసం సందర్భ ంగా నెలరోజుల పాటు బొందలదిన్నెకు చెందిన కోటా నడిపి బాలరంగారెడ్డి కుమారుడు కోటా రంగనాథరెడ్డి ఆయన కుటుంబసభ్యులు హాజరైన భక్తులకు అన్నదాన కార ్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అన్నదాతలను ఆలయ కమిటీ చైర్మన్ ఆలూరు రామచం ద్రారెడ్డి, ఆలయ ఇఒ సుబ్రమణ్య ంలు శాలువాతో సత్కరించి స్వామివారి చిత్రపటాన్ని అందచేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి చైర్మన్ ఆలూ రు రామచంద్రారెడ్డి, ఆలయ ఇఒ సుబ్రమణ్యం, అర్చకులు, ఆలయ సిబ్బంది ఆదినారాయణరెడ్డి, కాశీం తదితరులు పాల్గొన్నారు.


శ్రీదేవి, భూదేవి సమేత శ్రీరంగనాథస్వామికి కల్యాణోత్సవం నిర్వహించిన దృశ్యం


అన్నదానం దాతలను సన్మానిస్తున్న దృశ్యం

# చందన గ్రామంలో ముగ్గుల పోటీలు

యాడికి, జనవరి 16 ప్రభాతవార్త
సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకని మండలంలోని చందన గ్రామంలో సోమవారం లయన్స్, లియోక్లబ్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలను ఘనంగా నిర్వహించారు. దాదాపు 75 మంది యువతులు, మహిళలు పోటీల్లో పాల్గొన్నారు. మహిళలు వేసిన రంగవళ్లులు పలువురిని ఆకట్టుకున్నాయి. మన దేశ సంస్కృతి, సాంప్రదాయాలు, వ్యవసాయ రం గం, పాడి పంటల గురించి మహిళలు రంగవల్లుల రూపంలో వారి ప్రతిభను ప్రదర్శించారు. అనంతరం యువతీ, యువకులు నృత్యాలతో పాటలతో గ్రామ ప్రజలందరినీ అలరించారు. గంగిరెద్దు, గాలిపటం, గొబ్బెమ్మలు, హరిదాసు, భోగిమంటలు, మామిడాకులు, అరటిబోదెలు తదితర అంశాలను దృష్టిలో వుంచుకుని వేసిన ముగ్గులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు వరించాయి. పాల్గొన్న వారికి ప్రోత్సా హక బహుమతులను లయన్స్, లియో సభ్యులు అందచేశారు. ఇందులో భాగంగా ప్రతి ఏడాది నిదనాడు రామకృష్ణ తండ్రి రామాంజి నేయులు చేతుల మీదుగా పారిశుద్ధ్య మహిళా కార్మికులకు చీరలు పంపిణీ చేశారు. అనంతరం ముగ్గుల పోటీల్లో గెలుపొందిన వారికి మొదటి బహుమ తి గుర్రం రామాంజినేయులు చేతులు మీదుగా పట్టు చీరను, రెండవ బహుమతి న్యూ వికాస్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ కరస్పాండెంట్ రామకృష్ణ చేతుల మీదుగా పట్టుచీరను, మూడవ బహుమతిని జూటూరు హరినాథ్‌రెడ్డి చేతుల మీదుగా పట్టుచీరను, నాల్గవ బహుమతి సింగర రంగనాయకులు చేతుల మీదుగా పట్టుచీరను అందచే శారు. ఈ కార ్యక్రమంలో లయన్స్‌క్లబ్ సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.


ముగ్గులు వేస్తున్న మహిళలు


పారిశుద్ధ్య కార్మికులకు చీరలు పంపిణీ చేస్తున్న దృశ్యం

# ముస్లింలు ఐక్యత సాధించాలి - ఐక్యవేదిక సంఘం

యాడికి, జనవరి 16 ప్రభాతవార్త
ముస్లింలు అందరూ ఐకమత్యంతో కలిసిమెలిసి ఐక్యత సాధించాలని రాష్ట్రం ముస్ల ిం ఐక్యవేదిక సంఘం నాయకులు తెలిపారు. మంగళ వారం ఐక్యవేదిక సంఘం నాయకులు యాడికి, రాయలచెరువు, తదితర గ్రామా ల్లోని మసీదు కమిటీ సభ్యులతో సమావేశమై ముస్లిం ఐక్యవేదిక ప్రధాన అంశాల గురి ంచి చర్చించి వాటిని సాధించేందుకు చేయాల్సి న కృషి గురించి వివరించారు. మన రాష్ట్రంలోని దాదాపు 20 వేల మసీదులు కలుపుతూ ప్రతి మసీదు నుండి ఇద్దరు సభ్యులను ఈ ముస్లిం ఐక్యవేదికలో చేర్చుకుం టున్నట్లు వారు తెలిపారు. ఈ ఐక్యవేదిక యొక్క ప్రధాన ఉద్దేశ్యం పార్టీలకు, జమాతులకు అతీతంగా ముస్లింలను ఒక్క తాటిపై వుంచి ఐక్యంగా వుంచేలా చేయడమే తమ ప్రధాన ఉద్దేశ్యమని ముస్లిం ఐక్యవేదిక కార్యదర్శి మహమ్మద్‌అబ్దుల్ కలాం తెలిపారు. ఈ కార ్యక్రమంలో రాష్ట్ర ముస్లిం ఐక్యవేదిక సంఘం నాయకులతో పాటు ముస్లిం సోదరులు ఇస్మాయిల్, ఇబ్రహీం, మహబూబ్‌పీరా, షాన్‌బాషా, రహీం, తదితరులు పాల్గొన్నారు.


ముస్లింలను కలిసిన ఐక్యవేదిక సంఘం నాయకులు

# బోవి సమాజం ప్రజలకు అధునాతన భవనం నిర్మిస్తాం

## - శ్రీ సిద్ధరామేశ్వర జయంతోత్సవే కార్యక్రమంలో జిల్లా మంత్రి బి.నాగేంద్ర

ఫోటోనం. 16 బళ్లారి 03.
బళ్లారి, జనవరి16, ప్రభాత వార్త; కష్టపడి, శ్రమించి జీవనం సాగిస్తున్న బోవి వడ్డెర సమాజం ప్రజలు నిరాడంబర జీవనం సాగించే సౌముల్యాని, జిల్లాలో వారి కోసం రూ.2 కోట్ల వ్యయంతో అధునాతన కమ్యూనిటీ భవనాన్ని నిర్మించడం జరుగుతుందని, రాష్ట్ర యువ సబలీకరణ, ఎస్టీ వర్గాల సంక్షేమశాఖ, క్రీడాశాఖ మంత్రి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి బి.నాగే ంద్ర తెలిపారు. నగరంలో 852వ శివయోగి శ్రీసిద్ధరామేశ్వర జయంతోత్సవ కార్యక్రమాన్ని చిత్రప టానికి పుష్పాంజలి సమర్పించి ప్రారంభించారు. ఈ సందర్భంలో మాట్లాడిన ఆయన బళ్లారి నగర పరిధిలో గానీ, రూరల్ ప్రాంతంలో గానీ స్థలం గుర్తిస్తే త్వరలోనే భూమిపూజ చేసి భవన నిర్మాణం ప్రారంభిస్తామని, వ్యక్తిగతంగా తాను రూ.10 లక్షలు విరాళంగా అందజేస్తున్నట్లు పేర్కొన్నారు. రాళ్లు, బండలు కొట్టే వృత్తిలో జీవనం సాగించే బోవి, వడ్డెర ప్రజలకు ప్రభు త్వంతో చర్చించి, తాలూకాలోని బండిహట్టి, సంగనకల్ తదితర ప్రాంతాల్లో ప్రభుత్వ నియమాల ప్రకారం కొండల్లో అధీకృతంగా పరిమితికి లోబడి కట్టడానికి ఉపయోగించే సైజురాళ్లు, కంకర రాళ్లు కొట్టుకునేందుకు అవకాశం కల్పిస్తామన్నారు. శైక్షణికంగా, రాజకీయంగా, ఆర్థికంగా బోవి సమాజం ప్రజలు సదృఢం కావాలన్నది ప్రభుత్వం ఉద్దేశమని, ఇందుకోసం తాను అన్నివిధాలుగా సమాజానికి వెన్నంటిగా ఉంటానని చెప్పారు. నగర మేయర్ బి.శ్వేత అధ్యక్షత వహించి మాట్లాడారు. ఇదే సందర్భంలో సమాజానికి చెందిన పీహెచ్‌డీ పొందిన విద్యార్థుల్ని సన్మానించారు. జిల్లాధికారి ప్రశాంత్‌కుమార్‌మిశ్రా, జిల్లా ఎస్పీ రంజిత్‌కుమార్ బండారు, కన్నడ సాహిత్య పరిషత్ జిల్లా అధ్యక్షుడు నిష్టి రుద్రప్ప, కన్నడ- సంస్కృతి శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ బి.నాగరాజులతో పాటు పాలికె సభ్యులు, బోవి సమాజం ప్రజలు, ప్రముఖులు, పదాధికారులు వందలాది సంఖ్యలో పాల్గొన్నారు.


శ్రీ సిద్ధరామేశ్వర జయంతోత్సవాన్ని ప్రారంభిస్తున్న జిల్లా మంత్రి బి.నాగేంద్ర

# రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

## -తీవ్ర గాయాలైన ఒకరిని జిల్లా కేంద్ర ఆసుపత్రికి తరలింపు

ఉరవకొండ, జనవరి 16 ప్రభాతవార్త
మండల పరిధిలోని చిన్నముష్టూరు గ్రామ సమీపంలో అనంతపురం -బళ్లారి 42వ నంబర్ జాతీయ రహదారి కల్లంబండ ఆంజినేయస్వామి ఆలయంవద్ద మంగళవారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో పెద్దముష్టూరు గ్రామానికి చెందిన రామకృష్ణ అనే వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. పెద్దముష్టూరు నుండి ఉరవకొండకు వస్తున్న రామకృష్ణ తన ముందు వెళుతున్న మరొక ద్విచక్రవాహన చోదకుడు ఉన్నఫలంగా లత్తవరం రోడ్డులోకి వాహనాన్ని తిప్పడంతో అతని వాహనాన్ని వెనుకవైపు నుండి తన ద్విచక్రవాహనంతో ఢీకొన్నాడు. దీంతో రెండు ది ్వచక్రవాహనాలు అదుపుతప్పి ఇరువురు కిందపడి గాయాలపాలయ్యారు. విషయం తెలియ ంగానే 108 వాహనం ఘటనా స్థలానికి చేరుకొని గాయపడిన ఇరువురిని ఉరవకొండ ప్రభుత్వానికి చికిత్స నిమిత్తం తరలించారు. ఇక్కడ ప్రాథమిక చికిత్స అనంతరం తీవ్రంగా గాయపడిన రామకృష్ణను మెరుగైన చికిత్సకై జిల్లా కేంద్ర ఆసుపత్రికి తరలించారు.

# గోపూజలో పాల్గొన్న బాణా నాగేశ్వర్‌రెడ్డి దంపతులు

తాడిపత్రిరూరల్, జనవరి 16 ప్రభాతవార్త
మండలంలోని ఆవులతి ప్పాయపల్లి గ్రామంలోని శ్రీరమ ణ మహర్షి ఆశ్రమంలోని గోశాలలో శ్రీచింతల వేంకటం ్మణస్వామి ఆలయ కమిటీ మా జీ చైర్మన్ బాణా నాగేశ్వ ర్‌రెడ్డి దంపతులు గోపూజలో పాల్గొ న్నారు. సంక్రాంతి, కనుమ పండుగను పురస్కరించుకుని వారు అర్చకుల వేమంత్రాల నడుమ గోమా తలకు పూజలు నిర్వహించి వాటిని చెరుకుగడలు, ఆకులను, బెల్ల ం తినిపించారు. అదేవిధంగా ఆవు దూడల కాలిగెట్టెలను పవిత్ర జలాలతో శుద్ధి చేసి వాటిని నూతన వస్త్రాలతో అలంకరించి పూజలు నిర్వహించారు.


ఆవుకు పశుగ్రాసం తినిపిస్తున్న బాణా నాగేశ్వర్‌రెడ్డి దంపతులు

# శ్రీరాముని అక్షింతలు పంపిణీ

యల్లనూరు, జనవరి 16 ప్రభాతవార్త
మండలంలోని తిరుమలాపురం పంచాయతీ సర్పంచు రామాంజులరెడ్డికి శ్రీరాముని పూజిత అక్షింతలను అందచేశారు. ఇందులో భాగంగా ఎస్ఎస్ఎఫ్ కార్యకర్త సూర్యప్రసాద్, తాడిపత్రి ఖండధర్మ ప్రచారక్ శ్రీకాంత్‌రెడ్డి, యల్లనూరు మండల అధ్యక్షులు కెబి హరీష్‌లు తిరుమలాపురంకు వెళ్లి సర్పంచు రామాంజులరెడ్డితో పాటు రామసుబ్బారెడ్డికి శ్రీరాముని అక్షింతలు అందచేసి శ్రీరాముల వారి విగ్రహప్రతిష్ఠకు ఆహ్వానించారు.


సర్పంచు రామాంజులరెడ్డికి అక్షిం తలు, కరపత్రాలను అందచేస్తున్న దృశ్యం

# రాజహంస శ్రీనివాసులుకు టీడీపీ ఎంపీ టికెట్టు ఇవ్వాలి

## -విలేఖరుల సమావేశంలో కురుబ సంఘం నాయకులు

ఉరవకొండ, జనవరి 16 ప్రభాతవార్త
అనంతపురానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, రియల్టర్, కురుబ సంఘం జిల్లా అధ్యక్షులు రాజహంస శ్రీనివాసులుకు తెలుగుదేశం పార్టీ అనంతపురం పార్లమెంటు టికెట్టు కేటాయించాలని కురుబ సంఘం నాయకులు కోరారు. పట్టణంలోని స్థానిక ఆర్‌అండ్‌బీ అతిథిగృహం ఆవరణంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో నాయకులు చాబాల కె.ఈశ్వరప్ప, సి.చిరంజీవి, ఎ.పులీంద్ర, కె.రమేష్, బి.బాలరాజు, డి.శరత్, యు.పెదభీమ తదితరులు మాట్లాడారు. అనంతపురం పార్లమెంటు పరిధిలోని 7 నియోజకవర్గాల్లో 30శాతానికి పైగా కురుబ కులస్తులు ఉన్నారని ఇందులో రాయదుర్గం, ఉరవకొండ, కళ్యాణదుర్గం, గుంతకల్లు, అనంతపురం, శింగనమల నియోజకవర్గాల్లో గెలుపోటములను నిర్ణయించే సత్తావున్న సంఖ్యా బలం కురుబలకు ఉందన్నారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి రాజహంస శ్రీనివాసులు నిబద్ధత కల్గిన కార్యకర్తగా పనిచేస్తూ వస్తున్నారన్నారు. కురుబ కులంలోని నిరుపేద విద్యార్థులకు విద్య పరంగా ఫీజులు చెల్లించలేని వారికి ఆర్థిక సాయాలు చేస్తూ కురుబ సంఘం తరపున సహకారం అందిస్తున్నారన్నారు. ప్రకృతి వైపరిత్యాల సమయంలో గొర్రెల కాపరులకు నష్టపరిహారం ఇప్పించి అండగా నిలుస్తున్నారన్నారు. కురుబల ఆరాధ్యదైవాలైన బీరప్పస్వాముల గుడికట్ల సంబరాలను జిల్లాలోని 250 గుడికట్లను అనంతపురం నగరంలోని లక్షలాది మంది కురుబలను కలిపి ఘనంగా నిర్వహించి కురుబల చరిత్రలో సువర్ణ అధ్యాయాన్ని లిఖించారన్నారు. ఆయన అన్ని వర్గాలు, కులాలు, మతాలకు చెందిన వారితో సత్సంబంధాలు కొనసాగిస్తూ సోదరభావంతో కలిసిపోయారని ఆయనకు టీడీపీ అదిష్ఠానం ఎంపీ టికెట్టు కేటాయించాని కోరారు. ఈ సమావేశంలో నాయకులు చాబాల గోపాల్, డి.పవన్, కె.బాబు, డి.శీన, కె.రామాంజినేయులు, పి.పూజారి బషి, కె.నాగభూషణ తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న కురుబ నాయకులు

# అర్ధనారీశ్వరునిగా దర్శనమిచ్చిన నంజుండేశ్వరస్వామి

## -22న మండలపూజ జరుగుతుందన్న కమిటీ

ఉరవకొండ, జనవరి 16 ప్రభాతవార్త
పట్టణంలోని పాతపేటలోగల పురాతన నంజుండేశ్వరస్వామి ఆలయంలో స్వస్తిశ్రీ శోభకృత్‌నామ సంవత్సరం పుష్యమాస పంచమి మంగళవారం కనుమ పండుగ సందర్భంగా స్వామివారు అర్ధనారీశ్వరునిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఈశ్వర లింగాన్ని అర్ధనారీశ్వరునిగా ప్రత్యేకంగా అలంకరించగా వందలాది మంది స్వామివారి దివ్యమంగళ స్వరూపాన్ని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ బాధ్యులు మాట్లాడుతూ ఈనెల 22వ తేదీన బోల్డోన రామనాథశాస్త్రి ఆధ్వర్యంలో మండలపూజ జరుగుతుందన్నారు. 23న పాతపేట ప్రజల సమక్షంలో ఆలయ అభివృద్ధిపై ప్రత్యేక సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.


అర్ధనారీశ్వరుని అలంకరణలో నంజుండేశ్వరస్వామి

